

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
మంగళవారం 04, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# కేసీఆర్ రాజీనామా చేయాలి

- పేపర్ లీకేజీల వ్యవహారానికి నైతిక బాధ్యత వహించాలి
- పొంగులేటి డిమాండ్
- గ్రూప్-1 లీకేజీ వ్యవహారం మరవకముందే టెన్త్ పేపర్ లీకేజీ ఘటన బాధాకరం
- విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
- వెంటనే బాధ్యులపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి

(చింతకాని-కెరటం న్యూస్) :

గ్రూప్ -1 పేపర్ లీకేజీ వ్యవహారం మరవకముందే టెన్త్ పేపర్ లీకేజీ ఘటన జరగడం దురదృష్టకరం, బాధా కరమని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ పేపర్ లీకేజీల వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తన సీఎం పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చింతకాని పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న ప్రభుత్వం ఇప్పుడు విద్యార్థుల జీవితాలను ఇబ్బందులోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సంఘటన జరిగినప్పుడల్లా కిందిస్థాయి సిబ్బందిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటుందని విమర్శిం చారు. ఉన్నతాధికారులతో పాటు దీనికి కారకులైన బాధ్యులపై చట్ట రీత్యా తీసుకోవాలని డిమాండ్ చేశారు. లీకేజీల వ్యవహారాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకులకు సిట్ నోటీసులు జారీచేయడం కాదని, చిత్తశుద్ధి ఉంటే కారుకులైన వారిని కఠినంగా శిక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలన్నారు.



## కట్టుకున్నోడే కాలయముడై కడతేర్చాడా?

- ఖమ్మం డిపో మహిళా కండక్టర్ దేవమణి దారుణహత్య
- ప్రగాఢ సంతాపం తెలిపిన ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు..

2 లో





## బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం
- యావత్ దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారు
- చింతకాని మండల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాం
- దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే
- వచ్చే ఎన్నికల్లో మధిర అసెంబ్లీపై గులాబీ జెండా ఎగరవేస్తాం
- కొదుమూరులో లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశం
- పాల్గొన్న తాతా మధుసూదన్, కొండబాల కోటేశ్వరరావు, బొమ్మెర రామూర్తి
- కార్యకర్తలకు స్వయంగా భోజనం ఒడ్డించి వారితో కలిసి భోజనం చేసిన కమల్ రాజు..

3వ పేజీలో..

## కారేపల్లి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం అదుర్స్..

- భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు
- మండలం మాణిక్యారంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం
- భారీగా తరలి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- ఎమ్మెల్యే రాములు నాయక్ డీసీసీబీ ఛైర్మన్ కూరకుల నాగభూషణం, జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర్లు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు



3వ పేజీలో..

# కట్టుకున్నోడే కాలయముడై కడతేర్చాడా!

### ఖమ్మండిపో మహిళా కండక్టర్ దేవమణి దారుణహత్య
### ప్రగాఢ సంతాపం తెలిపిన ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఆర్టీసీ ఖమ్మం డిపో మహిళా కండక్టర్ ఎక్కిరాల దేవమణి (వయస్సు 37 సం")ఆదివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు.ఖమ్మం బస్ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ,డిపో సమీపంలోని అద్దె గృహంలో ఎనిమిదో తరగతి చదువుతున్న తన కుమార్తె అశ్విత తో దేవమణి నివసిస్తున్నారు. తన మేనమామ కొడుకు అయిన రామాంజారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇనుప రాంబాబు తో దేవమణి వివాహం జరిగింది.తరచుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో పిల్లల చదువులపై మా గొడవల ప్రభావం పడొద్దనే ఉద్దేశంతో పదో తరగతి చదువుతున్న తన కుమారుడు ప్రణవతేజ్ ను ఖమ్మంలోని నిర్మల్ హృదయ హైస్కూల్ హాస్టల్లో ఉంచి దేవమణి చదివిస్తున్నారు.సోమవారం నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నందున ఆదివారమే హాస్టల్లో ఉంటున్న కొడుకు దగ్గరికి వెళ్లి పరీక్షకు కావలసినవన్నీ కొనిచ్చి,మంచి ర్యాంకు సాధించాలని,మంచి చదువుతో ప్రయోజకుడివి కావాలనే తన ఆకాంక్షను కుమారుడికి తెలిపి తన ఇంటికి చేరుకున్నది దేవమణి.ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ ఇంటి గురించి,పిల్లల గురించి పట్టించుకోకుండా తాగుడకు బానిసైన తన భర్తతో వేగలేక,కుటుంబ పెద్దలు చెప్పినా అతను వినకపోవడంతో తనకు విడాకులు ఇప్పించమని ఖమ్మం కోర్టును ఆశ్రయించింది దేవమణి. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఉన్న దేవమణి భర్త రాంబాబు ఆమె ఉంటున్న చోటుకు వచ్చి ఆమెతో పెనుగులాడాడు.ఈ క్రమంలో అమ్మని కొట్టొద్దు అంటూ కేకలు వేస్తూ,అడ్డువచ్చిన కూతుర్ని కూడా కొట్టడంతో ఆమె స్పృహతప్పి



పడిపోవడంతో,భార్యను తలపై కొట్టే ప్రయత్నంలో ఆమె చేతులు అడ్డం పెట్టగా రెండు చేతులకు బలమైన దెబ్బలు తదిలాయి.వెంటనే తలపై మోదటంతో తీవ్ర రక్తంస్రావమై ఆమె అక్కడికక్కడే మరణించినట్లు స్థానికులు తెలిపారు.

**దేవమణి మరణంతో ఖమ్మండిపోలో విషాదం**

తన కుటుంబంలో ఎన్ని సమస్యలున్నప్పటికీ మంచి స్నేహశీలిగా,ఎప్పుడు నవ్వుతూ తన విధులు సక్రమంగా నిర్వహించే దేవమణి దారుణ హత్య పట్ల ఆర్టీసీ ఖమ్మండిపో అధికారులు,ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.దేవమణి అంతిమ ఖర్చుల నిమిత్తం సంస్థ నుండి రు.20,000/-(ఇరవై వేలు)ను ఖమ్మం డిపో యాజమాన్య ప్రతినిధిగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాయప్ప దేవమణి కుటుంబ సభ్యులకు అందజేశారు.

**పదవ తరగతి పరీక్ష రాసే వరకూ కుమారుడికి తల్లి మరణం వార్త తెలియదు**

సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్ష రాయాల్సిన దేవమణి కుమారుడు ప్రణవతేజ్ కు పరీక్ష పూర్తయ్యే వరకూ తన తల్లి మరణ వార్త తెలియజేయలేదు. పరీక్ష పూర్తయిన తర్వాత స్కూల్ యాజమాన్యంతో మాట్లాడిన బంధువులు ప్రణవతేజ్ ను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీ వద్దకు తీసుకురావడం తో ఒక్కసారిగా అక్కడ కొంత ఉద్విగ్నత ఏర్పడింది.జరిగిన సంఘటనను నెమ్మదిగా కుమారుడికి తెలపడంతో తల్లి భౌతిక కాయాన్ని చూసిన ప్రణవతేజ్ బోరునవిలపించండంతో బంధువులందరూ ఒక్కసారిగా కన్నీరు కార్చారు. నిర్మల హృదయ హైస్కూల్ కరస్పాండెంట్ సాంబశివారెడ్డి ప్రభుత్వ వైద్యశాల వద్దకు వచ్చి తన స్కూలు విద్యార్థి ప్రణవతేజ్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు

**పుట్టిల్లు పినపాకలో దేవమణి అంత్యక్రియలు**

దారుణ హత్యకు గురైన మృతురాలు దేవమణికి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో శవపరీక్ష పూర్తయిన అనంతరం భౌతికకాయాన్ని ఆమె స్వగ్రామమైన వైరా మండలం పినపాక గ్రామానికి తరలించి తన పుట్టినింటిలో బంధువులు,స్నేహితులు,గ్రామస్తుల అశ్రునయనాల మధ్య క్రైస్తవ సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు.

దేవమణి మరణం పట్ల ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు,అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆర్.రామయ్య,చార్ట్ కంట్రోలర్ ఏఎస్ రావు,సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ కానిస్టేబుళ్లు భాస్కర్,పాషా,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు,రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,నాయకులు తోకల బాబు,పర్వీన్,మల్లికాంబ ఖమ్మం డిపో కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు సిరిపురపు సీతారామయ్య, గుండు మాధవరావు నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,గుగ్గిళ్ళ రోశయ్య,సరిత,కందికొండ నాగేశ్వరరావు,భాగ్యలక్ష్మి తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి మెరుగు రవీంద్రనాథ్ నాయకులు యాదగిరి,ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ అధ్యక్షులు పిల్లి రమేష్,ఎ. అనిత తదితరులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



# యువత క్రీడల్లో రాణించాలి

### -రైతు సంఘం జిల్లా నేత బండి.రమేష్,డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ లు పిలుపు
### -డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో కామంచికల్ గ్రామంలో క్రికెట్ పోటీలు.
### -విజేతలకు బహుమతులు ప్రదానోత్సవం చేసిన ప్రతాపనేని.వెంకటేశ్వర్లు

**కెరటం న్యూస్, రఘునాధపాలెం (ఏప్రిల్ 03):**

నేటి విద్యార్థులు,యు వకులు డ్రక్స్,మారకద్రవ్యలకు చెడు యసనాలకు గురికాకుండా క్రీడలో రాణించాలని రైతు సంఘం జిల్లా నేత బండి.రమేష్,డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ లు పిలుపునిచ్చారు. డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో కామంచికల్ గ్రామంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది. అన%శీ%తరం గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానోత్సవం చేయడం జరిగింది.ప్రధమ బహుమతిని గ్రామ మాజీ సర్పంచ్ ఆదర్శనేత అమరజీవి ప్రతపనేని. సత్యనారాయణ గారి జ్ఞాపకార్థం గా ఆయన కుమారుడు వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపనేని.వెంకటేశ్వర్లు గారు రూ,5000 మరియు షీల్డ్స్, ద్వితీయ బహుమతి రూ,3000 మరియు షీల్డ్స్ ని బహుకరించడం జరిగింది.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ నేడు సమాజంలో యువత అనేక చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను ఆగం చేసుకుంటునారని వారు తెలిపారు.చెడు అలవాట్లకు గురికాకుండా యువత క్రీడలలో రాణించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి చెరుకూరి.మురళీకృష్ణ, డి.వై.యఫ్.ఐ గ్రామ కార్యదర్శి వంశీ,నాయకులు ముస్తఫా,రాము,మహేష్, పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

### సుడా చైర్మన్ బచ్చు విజయ్, మేయర్ నీరజ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అమరజీవి దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా మంత్రి అజయ్ కుమార్ గారికి క్యాంపు కార్యాలయం నందు బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ,ఖమ్మం నగర మేయర్ నీరజ , సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ , ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం ఉద్యమంలో నేలకొరిగిన తొలి యోధుడు దొడ్డి కొమురయ్య. పోరాట వీరులకు నిత్యం స్ఫూర్తినిస్తున్న ఆ అమరుడి జయంతి నేడు. 1927 ఏప్రిల్ 3, తారికున తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా చేయడం అనేది ఎంతో గర్వించదగ్గ విషయం ఖమ్మం నగరంలో ఎంతో సుందరంగా తీర్చిదిద్దబడిన టువంటి లకారం ట్యాంక్ బండ్ పై స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారు ఎందరో మహాను భావులు ఈ రాష్ట్రం కోసం అమరులైనటువంటి అన్ని అణగారిన వర్గాలకు చెందినటువంటి పోరాట



యోధుల మహానుభావుల విగ్రహాలను పెట్టటం ఎంతో గర్వించదగ్గ విషయం అని అన్నారు రోజుకి వేలమంది పర్యాటకులు వచ్చేటువంటి ఈ స్థలంలో ఈ విగ్రహాలను చూసిన ప్పుడల్లా వారి త్యాగాలను స్మరించుకునే విధంగా ఏర్పాటు చేయటం ఎంతో ఆనందించ తగ్గ విషయం అని అన్నారు ఈకార్యక్రమంలో మంత్రిగారి వ్యక్తిగత సహాయకులు రవి కిరణ్ మదూరి సైదారావు ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు తొగర భాస్కర్ మహిళా అధ్య క్షురాలు తన్నీరు శోభారాణి , నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు శంషుద్దీన్, బుర్రి వినయ్,నగర పార్టీ కమి టీ సభ్యులు బ్రహ్మారెడ్డి, ఫరీద్ ఖాద్రి,నగర ప్రచార కార్యదర్శి సఖీన, లింగాల రవికుమార్ ,అమరగాని వెంకన్న గౌడ్, తమ్మిశెట్టి పరశురాం, ఉస్మాన్ , భో జట్ల రామ్మోహన్, కంచర్ల దయాకర్ ,తాజుద్దీన్, మరియు నాయకులు పాల్గొన్నారు

# ఎస్టీ సెల్ నగర అధ్యక్షులుగా శంకర్ నాయక్



### నియామక పత్రం అందజేసిన జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా శంకర్ నాయక్ నియమితులు అయ్యారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లీ ఖర్జున్ కర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీల ఆల్ ఇండియా ఆదివాసీ అధ్యక్షులు శివాజీ రావు మోగేజిల ఆదేశానుసారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమర్కలు నియమించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కష్ట పడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ దృష్టిలో పెట్టుకుంటుందని కష్ట పడే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు.గిరిజన పక్షాన గిరిజన సమస్యలపై పోరాడి ముందు ముందు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. ఆదివాసీ బిడ్డ గా వారి సమస్యలపై ప్రభుత్వంతో పోరాడాలని, భారత్ జోడో యాత్ర, హత్ సే హత్ యాత్ర స్ఫూర్తితో ఆదివాసీ తండాలో కాంగ్రెస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రాహుల్ గాంధీ సందేశం సిద్ధాంతం గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు చేరవేయలని సూచించారు. మోడీ, కేసీఆర్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ...తనపై నమ్మకముంచిన పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జగన్ లాల్ నాయక్, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్కకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కు నగర కాంగ్రెస్ అధ్యక్షుల మహమ్మద్ జావేద్ కు, మాజీ పార్లమెంటు సభ్యురాలు రేణుకచౌదరి కి సంబాని చంద్ర శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నియమ నిబంధనలను పాటిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# కారేపల్లి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం అదుర్స్

**భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు**

**మండలం మాణిక్యారంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం**

**ఎమ్మెల్యే రాములు నాయక్ డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం, జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు**





కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరా నియోజకవర్గంలో కారేపల్లి మండలంలోని మాణిక్యారం శివాలయం గుడి ప్రాంగణంలో సోమవారం కారేపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో 10 పంచాయితీల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైరా శాసనసభ్యులు శ్రీ లావుడియా రాములు నాయక్, జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ కూరకుల నాగభూషణం, జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. వారిని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా మహిళలు హారతి పట్టి, కోలాటం ఆడుతూ, బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పది పంచాయతీల నుండి 3 వేలకు పైగా టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పంపిన సందేశాన్ని మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ పార్టీ శ్రేణులకు చదివి వినిపించారు. గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు, బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన సందేశం కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపింది. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలి, దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు తెలంగాణలో ప్రతి గడపకు కేసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ప్రజా ప్రతినిధులందరూ నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. ఆనాడు ఎలాగైతే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విప్లవాత్మక పంథాను అనుసరించారో.. అలాగే ఈనాడు దేశహితం కోసం నూతన రాజకీయ ఒరవడిని కేసీఆర్ గారు ప్రారంభించడం జరిగింది అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ, ప్రగతి విధానాలు బీఆర్ఎస్ వేదికగా దేశం మొత్తానికి అమలు చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు పూర్తిస్థాయిలో మెజార్టీ సీట్లు వచ్చే అవకాశం లేదని సర్వేలు చెప్తున్నాయని దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతీయ పార్టీలతో బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఇప్పటికే చర్చలు జరిపారని అనేక మంది హేమాహేమీ నేతలు సీఎం కేసీఆర్ ఆలోచనలతో ఏకీభవించారని, కలిసి వచ్చేందుకు ఆసక్తిచూపుతున్నారని దేశంలో రాబోయే రోజుల్లో గుణాత్మక మార్పుకు బీఆర్ఎస్ నాంది పలుకుతుంది అన్నారు. తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి ఒకసారి చర్చించుకోవాలని అన్నారు. నిరంతరం గ్యాస్ ధరలు పెంచుతూ పెట్రోల్ ధరలు పెంచుతూ పేదోళ్ల నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బిజెపి నాయకులు కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టాలి అన్నారు. 60 ఏళ్ల పరిపాలనలో చేయలేని కాంగ్రెస్ ఇప్పుడు చేస్తాం అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలవాల వేసి నివాళులర్పించి వాటి పోరాట స్ఫూర్తిని ఒకసారి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో 10 పంచాయతీల మహిళలు సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ శాఖలు స్థానిక నాయకులు మండల ప్రజాప్రతినిధులు మండల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం**

**యావత్ దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారు**

**చింతకాని మండల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాం**

**మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే**

**పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం**

**వచ్చే ఎన్నికల్లో మధిర అసెంబ్లీ పై గులాబీ జెండా ఎగరవేస్తాం**

**లింగాల కమల్ రాజు, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, కొండబాల కోటేశ్వరరావు,బొమ్మెర రామూర్తి**





నన్నక కోటయ్య, కెరటం న్యూస్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరుతున్నాయని ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జ్ శేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు బొమ్మెర రామూర్తి పేర్కొన్నారు సోమవారం నాడు చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో జ్యోతి ఫంక్షన్ హాల్ నందు జడ్పీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన 13 గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని యావత్ దేశం మొత్తం కేసీఆర్ గారి నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు రాష్ట్రంలో కెసిఆర్ గారు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు చింతకాని మండల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాం అన్నారు. మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత %దీ=ా% ప్రభుత్వానిదే అన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర అసెంబ్లీ పై కూడా గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం కార్యకర్తలకు స్వయంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు భోజనాలు ఒడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన చెక్కును లబ్ధిదారునికి అందజేసిన లింగాల కమల్ రాజు



నన్నక కోటయ్య, కెరటం న్యూస్

బోనకల్ మండలం ఆళ్ళపాడు గోవిందపురం గ్రామంలో షేక్ నాగుల మీరా గారు ఇటీవల కరెంటు షాక్ ప్రమాదంతో మరణించడం వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో వారికి పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 2,00,000/%--%లక్షల రూపాయల చెక్కును వారి సతీమణి (నామిని) షేక్ సహిన గారికి మండల మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నేరుగా వారి ఇంటికి వెళ్లి లబ్ధిదారునికి, వారి కుమార్తెలకు చెక్ అందజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ సభ్యత్వం కలిగినటువంటి ఏ నాయకునికి కార్యకర్తకు కష్టం వచ్చినా పార్టీ అండగా ఉండాలనే ఉద్దేశంతో పార్టీ సభ్యత్వం కలిగిన నాయకునికి ఇన్సూరెన్స్ చెల్లించి కష్టం వచ్చిన కార్యకర్త కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో పార్టీ ఇన్సూరెన్స్ ను చెల్లించి మనకి లబ్ధి చేస్తూ మనకి అండగా ఉంటున్న చంద్రశేఖర రావుకి మనమందరం అండగా ఉండాలని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అదేవిధంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## దొడ్డి కొమరయ్యకు నామ నాగేశ్వరరావు నివాళి

**న్యూఢిల్లీ / హైదరాబాద్/ ఖమ్మం ,ఏప్రిల్ 3:కెరటం న్యూస్**



తెలంగాణలో భూ స్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో నివాలర్పించి, స్మరించుకున్నారు.దొడ్డి కొమరయ్య జయంతిని ఏప్రిల్ 3న అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోరాట యోధులకు సీఎం కేసీఆర్ సముచిత గౌరవం కల్పించారని అన్నారు. దోపిడీ, అణచివేతలను కొమరయ్య సమర్థవంతంగా ఎదుర్కొన్నారని అన్నారు.స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిర్లు ఊదారన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కొమరయ్య ప్రాణాలకు తెగించి ఉద్యమించారన్నారు. నిజాం సంస్థానంలో ప్రజలకు స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరు సల్పి వీర మరణం పొందరన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ...ప్రజల రక్షణ కోసం తుపాకీ తూటాలకు నేలకొరిగిన అరుణతార కొమరయ్య అని, తెలంగాణా విప్లవోద్యమంలో ఆయన చెరగని ముద్ర వేశారని నామ అన్నారు.సమ సమాజ నిర్మాణానికి విప్లవ జ్వాలై పరితపించారన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకు పోవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## పెట్రోల్ బంకు నిర్వహణ బాధ్యతలు స్థానిక గిరిజన నిరుద్యోగ యువతకి అప్పగించాలని ఐ టి డి ఏ అధికారులకు విజ్ఞప్తి

**కెరటం న్యూస్ ఏప్రిల్ 3 దుమ్ముగూడెం :**



మండల పరిధి చిన్న బండిలో గ్రామంలో గిరిజన సహకార సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు యాజమాన్య నిర్వహణ బాధ్యతలు స్థానిక ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువతీ యువ కులకే అప్పగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక నిరుద్యోగ యువతీ యువకులు సోమవారం భద్రాచలం ఐటిఐపిఓ కార్యాలయంలో ఏపీఓ కి దరఖాస్తు అందజేశారు. అధికారులను కలిసిన వారిలో సరియం వీర్రాజు పిసా కార్యదర్శి వాగే రాజేశ్వరి వార్డు సభ్యులు పోడియం వెంకటరమణ తెల్లం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదో తరగతి**

# పరీక్షలు షురూ..

- ◆తొలిరోజు భద్రాద్రి జిల్లాలో 12,480 మంది,
- ◆ఖమ్మం జిల్లాలో 16,818 మంది హాజరు
- ◆గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- ◆పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు
- ◆కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభ మయ్యాయి. భద్రాద్రి జిల్లాలో రెగ్యులర్ విద్యార్థుల కోసం 70, ప్రైవేట్ విద్యార్థుల కోసం 2 కేంద్రాలు మొత్తం 72కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెగ్యులర్ విద్యార్థులు 12,540 మందికి హాల్‌టిక్కెట్లు జారీ చేయగా 12,480 మంది హాజరయ్యారు. 60 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 175మందికి 149మంది హాజరుకాగా, 26మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను డీఈవో సోమశేఖరశర్మ సందర్శించారు. ఐదుగురు ఫ్లైయిగ్ స్కాడ్‌లు 25 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల సహాయ సంచాలకుడు మాధవరావు మూడు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. పరీక్షా సమయం కంటే గంట ముందుగానే విద్యార్థులు చేరుకోవడంతో సిబ్బంది వారిని పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. అన్ని పరీక్షాకేంద్రాల వద్ద తాగునీటి వసతిని కల్పించారు.

**ఖమ్మం జిల్లాలో..**

ఖమ్మం జిల్లావ్యాప్తంగా 103 కేంద్రాల్లో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. అధికారుల సూచనల మేరకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకున్నారు. తొలి వార్షిక పరీక్ష కావడంతో విద్యార్థులు తమ ఇష్టదైవానికి పూజలు చేశారు. హాల్‌టిక్కెట్లకు సైతం ప్రత్యేక పూజలు చేయించి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. తొలిరోజు జరిగిన తెలుగు పరీక్షలో మొత్తం 16,873 మంది విద్యార్థులకు 16,818 మంది హాజరు కాగా 55మంది గైర్హాజరయ్యారు. 99.67 శాతం హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఈ. సోమశేఖరశర్మ తెలిపారు. ఖమ్మం నగరంలోని పలు పాఠశాలలతోపాటు కారేపల్లి, కామేపల్లి మండలాల్లో పరీక్షా కేంద్రాలను డీఈవోతోపాటు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ పర్యవేక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.

## ప్రమాదంలో

# భారత రాజ్యాంగం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ ప్రతినిధి**

దేశంలో ప్రజాస్వామిక వాతావరణం, విలువలు పతనావస్థకు చేరాయనీ, రాజ్యాంగ వ్యవస్థలు ధ్వంసం చేయబడుతున్నాయనీ, మెజారిటీవాదం మైనారిటీని అణచివేస్తూ మొత్తం మీద భారత రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టివేశారని ఇలాంటి ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా పోరాడేందుకు గాను ప్రత్యామ్నాయ పౌర సమాజం (సిటిజన్ కలెక్టివ్ ఫర్ ఆల్టర్‌నేటివ్)కు శ్రీకారం చుట్టినట్టు సీసీఏ కన్వీనర్లు డా.ఎంఎఫ్‌గోపీనాథ్, డా.యలమంచిలి రవీంద్రనాథ్, డా.రెహనాబేగం, రవిమారుత్ అన్నారు. సోమవారం ఖమ్మం ఐఎంఏ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రత్యామ్నాయ పౌరసమాజం అనే వ్యవస్థ పుట్టుకకు గల కారణాలు, విధులు, బాధ్యతలు, జాతీయ, అంతర్జాతీయ ప్రజాసమస్యలపై సైతం తమ ఆర్గనైజింగ్ కమిటీ స్పందిస్తుందన్నారు. ప్రధానంగా నేడు భారత దేశంలో ఒక ప్రత్యేక పరిస్థితులను ఎదుర్కొంటున్నామని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నీ ఒకదాని తరువాత ఒకటి ధ్వంసం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్, న్యాయస్థానాలు, ఇలా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసుకుట్ర వేగంగా జరుగుతోందన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేస్తామని చెప్పిన కేంద్రంలోని పాలకులు తాజాగా భారత రాజ్యాంగానే సమూలంగా తొలగించి మనుస్మృతిని ఆమోదించేందుకు అడుగులు వేస్తున్నారని అన్నారు. పరిపాలనా ధోరణి ఫాసిస్టు విధానంగా రూపుదిద్దుకొంటోందన్నారు. భారతీయ ఫాసిస్టు విధానం మెజారిటీ మతం పునాదిగా కులం ప్రాతిపదికగా



పితృస్వామ్య పరిపాలనను అమలు చేస్తూ, ఆశ్రిత పెట్టుబడిని పెంచి పోషిస్తోందన్నారు. ఈ పరిస్థితిలో భారత పాలనా వ్యవస్థలో ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా, రాజ్యాంగ వ్యవస్థల పరిరక్షణ కోసం ఖమ్మం పట్టణంలోని ప్రజాస్వామిక వాదులు, మేధావులు కలిసి ప్రత్యామ్నాయ పౌర సమాజంగా ఏర్పడి ప్రజలలో ప్రజాస్వామిక చైతన్యం పెంచటం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భారతీయ ఫాసిస్టు ధోరణి 'రాజ్యాంగ సంస్థల పరిరక్షణ' అనే అంశంపై బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఐ.వి. రమణారావు, స్పర్శ భాస్కర్, బండారు రమేష్ ప్రచార సారథులుగా, మువ్వా శ్రీనివాసరావు సలహాదారులుగా, ప్రశాంతి ఆర్థిక వ్యవహారాల ఇన్చార్జిగా, న్యాయ సహాయ కమిటీ కొల్లి సత్యనారాయణ, శ్రీమతి సంధ్యారాణి, జక్కంపూడి నాగేశ్వర రావు, తిర్మల్ రావు, మేకల సుగుణారావులు ఉన్నారు. ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు ఈ వేదికలో కలిసిరావాలని వారు కోరారు.